# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 82 ప్రకాశం, ఆదివారం 21- 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు ఉచిత మెడికల్ క్యాంప్...



క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా.... మార్కాపురం పట్టణంలోని శ్రావణి హాస్పిటల్ నందు ఈనెల 21 వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రేపు ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఇంటిలెక్చువల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా పేదల కోసం నిర్వహించే ఈ ఉచిత మెడికల్ క్యాంపు ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రావణి హాస్పిటల్ నందు కొనసాగుతుంది.కావున మార్కాపురం మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.....

## మాలకొండ ఆదాయం రూ. 6,17,122 లు



క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి వలేటివారిపాలెం, మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయము కు రూ , 6,17,122/లు ఆదాయము వచ్చిందని డిసి చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్తరం రూ 5,850, కుంకుమార్చన రూ 21 120, తలనీలాలు రూ 24 775, వాహన పూజలు 2360, ప్రత్యేక దర్శనం 1,89, 200, స్థల పురాణం 700, రూమ్ అద్దెలు 23,520 కవర్ల 6450, లడ్డు ప్రసాదము 1,73 ,275 /అన్నదానం 1,59756, విరాళాలు 10,116 మొత్తం కలిపి రూ. 6,17,122 లక్షల ఆయన ఆదాయము వచ్చిందని తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ ఎమ్మెల్యే కావ్య




కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైం కౌంటర్ ప్రతినిధి,సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో ప్రజా దర్బార్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డ్ లో నుంచి వచ్చిన ప్రజలతో వినతులను స్వీకరించారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను తెలపాలని కోరారు. అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతా యన్నారు. స్వీకరించిన వినతులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికా రులను ఆయన ఆదేశించారు.

# మనిషి మానవ విలువలతో జీవించాలి, విలువలతో కూడిన మానవ ధర్మాన్ని పాటించాలి

క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా.....మనిషి మానవ విలువలతో జీవించాలని, విలువలతో కూడిన మానవ ధర్మాన్ని పాటించాలనే ఉన్నత లక్ష్యంతో నిస్వార్ధంగా నిరుపేద, వితంతువులకు వృద్ధులకు, దివ్యాంగులకు చలికాలం ఉపయోగపడే విధంగా స్నేహహస్తం చారిటబుల్ ద్వారా 600 మందికి రగ్గులు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని కనిగిరి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ పేర్కొన్నారు శనివారం కనిగిరి పట్టణంలో స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డి సుధీర్ బాబు అధ్యక్షతన వారి తల్లిదండ్రులైన డి మోహన్ రావు తల్లి కృపమ్మ జ్ఞాపకార్థం 15వ సంవత్సరాలుగా కనిగిరి మరియూ చుట్టుపక్కల ప్రాంతంలోని నిరుపేద వృద్ధులకు దివ్యాంగులకు వితంతువులకు రగ్గులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు డి.ఎస్.పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ ప్రతి మనిషి వ్యక్తిగత స్వార్థంతో జీవిస్తున్న ఈ రోజుల్లో సమాజం పట్ల సమాజం లో ఉండే నిరుపేదల పట్ల మూగ జీవుల పట్ల నిరాధనకు గురైన బాలల పట్ల, వివిధ ప్రమాదాల్లో గాయపడిన అత్యవసరంగా రక్త నిలువుల అవసరమైన వారికి రక్తం అందించటం, రక్తహీనత ఉన్న నిరుపేదగర్భిణీ స్త్రీలకు, రక్త నిలువలు అందించడం, కనిగిరి నియోజకవర్గ పరిధిలోని సుదూర ప్రాంతాల నుండి వివిధ వైద్య సేవల నిమిత్తం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వం వైద్యశాలకు వచ్చిన వారికి ప్రతి సోమవారం వ్యాధిగ్రస్తులకు వ్యాధిగ్రస్తులు పక్కన వచ్చే సహాయకులకు ఉచిత భోజనం అందించటం ప్రతిరోజు ఆహారాన్ని సేకరించి గిరిజన ప్రాంతంలోని పేద కుటుంబాలకు ఆహార అందించటం నిజంగా వెలకట్టలేని సేవా కార్యక్రమాలని ప్రతి ఒక్కరు డి.సుధీర్ బాబు అని ఆదర్శంగా తీసుకుని సమాజంలో తమ వంతు సహాయ సహకారం అందించినప్పుడే మానవ ధర్మం నిర్వర్తించినట్లు అని పేర్కొన్నారు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ కొంతమంది బ్రతికుండగానే వాళ్ళ తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేస్తూ వృద్ధాశ్రమంలో పెడుతున్నారని కానీ సుధీర్ బాబు తల్లిదండ్రులు మరణించిన తర్వాత కూడా వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా 15 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేయటం తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేసే కుటుంబ సభ్యులకు కనువిప్పు కలిగించాలని, వేసవి కాలంలో అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి మూగజీవులు నీటి నిలువ లేక దాహంతో మరణించకూడదని అవి ఈ ప్రపంచంలో ప్రాణం ఉన్న జీవులనని వాటిని కాపాడుకోవడం మన ధర్మం అనే సిద్ధాంతంతో అటవీ ప్రాంతంలో వాటికి మంచినీటి వస్తుంది ఏర్పాటు చేయటం, ఎవరైనా ప్రమాదంలో ప్రమాదవశాత్తు గాయపడి శాశ్వతంగా దివ్యాంగులైన వారికి వైద్య సేవలు, ఆర్థిక తోడ్పాటు అందించటం చాలా గర్వకారణం అని ఎంతోమంది స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలకు వారి యొక్క సూచనలు సహాయ



సహకారాలు అందిస్తుంటారని స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఎంతో నిబద్ధతతో నిస్వార్థంతో సేవా కార్యక్రమాలు ఈ కనిగిరి ప్రాంతంలో నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు , సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, మాట్లాడుతూ కరోనా సమయంలో సుధీర్ బాబు స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలు విలువ కట్టలేనివని సుధీర్ బాబు చేసే సేవా కార్యక్రమాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని నిజంగా మనందరికీ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కనిగిరి ఎస్సై శ్రీరామ్, స్నేహహస్తం సభ్యులు వెంకట రమణ,బేబీ రాజ్, కిషోర్ బాబు, కాసిం పీరా,అక్బర్ వలి, భాస్కర్, రహంతుల్లా, జాకబ్, గౌస్, వెంకటేశ్వర్లు, మిక్కీ, ఇమామ్ హుస్సేన్, లక్ష్మణఆచారి, షాహిద్, స్వర్ణ బాబు తదితరులు పాల్గొన్నారు....

# చీపురు పట్టి రోడ్లు ఊడ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు



వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను కచ్చితంగా అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వలేటివారిపాలెం మండలం వలేటివారిపాలెం గ్రామంలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన స్వయంగా చీపురుపట్టి రోడ్లు ఊడ్చారు. జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు చుట్టూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని, తద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. భోజనానికి ముందు, వాష్ రూమ్ కు వెళ్లి వచ్చిన తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల వద్ద తల్లిదండ్రులకు పరిశుభ్రత గురించి వివరించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు వచ్చాయని తెలిపారు. మంచి బట్టలు, నాణ్యమైన భోజనం, ఇతర సౌకర్యాలన్నీ విద్యార్థులకు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కువసార్లు డీఎస్సీలు నిర్వహించి, పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వల్ల విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ప్రవర్తన ఎలా ఉంది అన్న విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోగలుగుతున్నారని చెప్పారు. వలేటివారిపాలెం హై స్కూల్ అభివృద్ధికి దాతల సహకారం ఎంతగానో ఉందని తెలిపారు. ఒక మాట చెప్పగానే గ్రామస్తులంతా ముందుకు వచ్చి పాఠశాల ఆవరణలో మట్టితోలి చదును చేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. అంతకుముందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శంకర్రావు తహ సిల్దార్ నయీం అహ్మద్, అగ్రికల్చర్ ఏడి శేషారెడ్డి, పశు సంవర్ధక శాఖ శాఖఏడిఏ డాక్టర్ సి హెచ్ చెన్నకేశవులు, గ్రామ సర్పంచ్ సాధు శ్రీలత, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు వలేటి మధు, కొంకా రమేష్, మన్నం మాధవ, కాకుమాని మాల్యాద్రి, గుత్తా తిరుపతయ్య, తిరుపతిస్వామి, షేక్ ఖాజావలి, నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, ప్రగడ శీను కామినేని అశోక్, మోదేపల్లి నారాయణ, మన్నం కృష్ణ, అత్తోట వెంకటేశ్వర్లు, మాధవ, కొండయ్య, మండలంలోని ఆయాగ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నా లేకపోయినా జనం జగన్ వెంటే ఉన్నారన్న సజ్జల

క్రైం కౌంటర్ న్యూస్ : జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు.అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు.జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు.

# రైతుల బాధలు అధికారులు అర్థం చేసుకోవాలి! ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**వలేటివారిపాలెం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజాదర్బార్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు ఎక్కువగా భూ సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేశారు. వివాదాస్పదం లేని, అధికారుల తప్పిదం వల్ల జరిగిన సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. రైతుల బాధలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చే అర్జీలన్నీ ముఖ్యమంత్రి కార్యాలయం లాగిన్ లో నమోదు చేస్తున్నట్లు చెబుతూ... ప్రతి అర్జీ పరిష్కారం అయ్యేవరకు పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా, ఆన్లైన్ లో తప్పులు, భూముల విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, కొన్నిచోట్ల భూములు 22ఏ లో నమోదు కావడం, మ్యుటేషన్లు లాంటి సమస్యలపైనే రైతులు దృష్టికి తీసుకువచ్చారు. నెలల తరబడి అర్జీలు ఇవ్వటమే తప్ప పరిష్కారం కావడం లేదని అన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగానే తప్పులు దొర్లాయని అన్నారు. రీసెర్వేల్లో జరిగిన తప్పులను సరిదిద్దడానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటివల్ల పంట రుణాలు ఇవ్వటానికి బ్యాంకులు అభ్యంతరం తెలుపుతున్నాయని, ఆ విషయాన్ని ఇటీవల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అధికారులు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలాగా పనిచేయాలని, ఈ అర్జీల పరిష్కార బాధ్యత అధికారులదేననీ అన్నారు. రైతులు ఇచ్చిన ప్రతి అర్జీని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, వారి ఆవేదనను విన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శంకరరావు తహసిల్దార్ నయీం అహ్మద్, అగ్రికల్చర్ ఏడి శేషారెడ్డి, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు, గ్రామ సర్పంచ్ సాధు శ్రీలత వలేటివారిపాలెం



మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు, వలేటి మధు, కొంకా రమేష్, మన్నం మాధవ, కాకుమాని మాల్యాద్రి, గుత్తా తిరుపతయ్య, తిరుపతిస్వామి, షేక్ ఖాజావలి, నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, ప్రగడ శీను కామినేని అశోక్, మోదేపల్లి నారాయణ, మన్నం కృష్ణ, అత్తోట వెంకటేశ్వర్లు, మామిళ్ళపల్లి మాధవ, మానికే కొండయ్య, మండలంలోని ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కుక్కలకు చర్మ వ్యాధి..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి! ఏ డి ఏ డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** వలేటివారిపాలెం, మండలా లలోని ఆయా గ్రామాలలో కుక్కలకు చర్మ సంబంధ వ్యాధులు వచ్చాయని వలేటివారిపాలెం, లింగ సముద్రం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు తెలిపారు. శరీరమంతా మచ్చలు, దురదతో విలవిల్లాడుతున్నాయనీ చెప్పారు. ఈ వ్యాధి ఒకదాని నుంచి మరొకదానికి వ్యాపిస్తుండటంతో పాటు, వ్యాధిగ్రస్త కుక్కలు జనసంచారం ఉన్న ప్రాంతాలలో సంచరించడంతో మనుషులకు సోకే ప్రమాదం ఉందని వైద్యులుపేర్కొన్నారు . మాంసం దుకాణాల వద్ద కోడి వ్యర్థాలను తినడం వల్ల ఈ వ్యాధి వస్తుందని, కోళ్ల పెంపకంలో యాంటీబయాటిక్స్, మందుల అవశేషాలు పేగులలో నిల్వ ఉండటమే తెలిపారు. గాలి ద్వారా వ్యాపించే ప్రమాదం ఉ ందని, అధికారులు వీధి కుక్కల విషయంలో జాగ్రత్తగా ఉండాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి..

## పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు





**క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రివలేటివారిపాలెం,** స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో మూడో శనివారం సందర్భంగా సూచనల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని, భవిష్యత్ తరాలను మెరుగైన కాలుష్య రహిత సమాజంలోకి తీసుకెళ్లడం కోసం తమ వంతు పాత్ర నిర్వహించాలని కోరారు. చెట్లుపెంపకం ద్వారా వాతావరణంలో ఎక్కువ ఆక్సిజన్ విడుదల కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేయవచ్చుఅని తెలియజేశారు. ప్రతి ఒక్కరు పర్యావరణం రహిత వస్తువుల్ని ఉపయోగించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని చెప్పారు. మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు రావని ఆయన పేర్కొన్నారు. వైద్యశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఏ డి ఏ చెన్నకేశవులతో పాటు సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు తీశారు వేయటం మరిచారు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ .....ప్రకాశం జిల్లా....** బెస్తవారిపేట మండలం బెస్తవారిపేట నుండి చిన్నకంభం వెళ్ళు రహదారి రోడ్డు వేయాలని పగలగొట్టారు కానీ నెలలు గడుస్తున్న పట్టించుకోవడం లేదు అనునిత్యం బెస్తవారిపేట నుండి చిన్నకంభం. తురిమెల్ల వెళ్ళు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సంభంధిత అధికారులు ఇప్పటికైనా రోడ్డు పనులు పూర్తి చేయాలనీ వాహనదారులు వేడుకుంటున్నారు....

# పొన్నలూరులో కరపత్రం ద్వారా మహిళకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్న మంత్రి స్వామి, పక్కన కలెక్టర్ రాజాబాబు

**ర్యాలీలు, సభలు, పరిశుభ్రత కార్యక్రమాలు**
**పొన్నలూరులో భారీ ప్రదర్శన**
**పాల్గొన్న మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు**
**ఇతరచోట్ల ప్రజాప్రతినిధులు హాజరు**
**విద్యార్థుల కోసం 'ముస్తాబు' ప్రారంభం**
**ఆరోగ్యానికి మంచి అలవాట్లపై అవగాహన**



**క్రైం కౌంటర్ న్యూస్ :** ఒంగోలు, డిసెంబరు 20 : పరిశుభ్రతే లక్ష్యంగా శనివారం జిల్లా అంతటా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం కొనసాగింది. ఈసందర్భంగా పలు ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడంతోపాటు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞలు చేయించారు. రాష్ట్ర మంత్రి నుంచి జిల్లాస్థాయి నేత వరకు, కలెక్టర్ నుంచి సచివాలయ ఉద్యోగి వరకు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికార యంత్రాంగం, సిబ్బంది పాల్గొన్నారు. ప్రతినెలా మూడో శనివారం ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఒక్కో నెలలో ఒక్కో అంశం ప్రధానంగా ప్రజలకు అవగాహన, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈసారి పరిశుభ్రత వాతావరణం కల్పించే అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అందులోభాగంగా పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత అంశాలపై వివరించారు. పారిశుధ్య కార్మికులను సత్కరించారు. అదేసమయంలో పాఠశాలలు ప్రత్యేకించి హాస్టళ్లలోని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని కూడా జిల్లావ్యాప్తంగా శనివారం ప్రారంభించారు. హైస్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టగా హాస్టళ్లలో ప్రత్యేకంగా ఇందుకు సంబంధించి రోజువారీ చేపట్టాల్సిన చర్యలపై నిర్దేశించి అమలు ప్రారంభిస్తున్నారు.

పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర ర్యాలీ

మండల కేంద్రమైన పొన్నలూరులో శనివారం ఉదయం వందలాది మందితో స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి, కలెక్టర్ రాజాబాబుతోపాటు పలువురు జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని లాంఛనంగా డాక్టర్ స్వామి ప్రారంభించారు. చీమకుర్తిలో జరిగిన స్వచ్ఛాంధ్ర ర్యాలీలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ పాల్గొనగా, కనిగిరిలోని అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అక్కడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరయ్యారు. గిద్దలూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్కడి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తర్లుపాడు మండలం జరిగిన కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, దోర్నాలలో టీడీపీ వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబులు పాల్గొన్నారు. అన్ని పట్టణాలు, మండల కేంద్రాలతోపాటు సచివాలయ స్థాయిలో కార్యక్రమాలు జరిగాయు. కాగా జిల్లాలోని పలు ఆర్టీసీ డిపోల అవరణలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో సంస్థ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహా సుదర్శన హోమం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** జనార్ధన స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈరోజు గోవిందమాల దీక్షా స్వాముల ఆధ్వర్యంలో మహా సుదర్శన హోమం ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో శనివారం జరిగింది. ఆలయ అర్చకులు కిషోర్ స్వామి, వేద పండితులు సీతారామస్వామి, అవినాష్ స్వాములు సుదర్శన హోమాన్ని శాస్త్రోక్తంత్తంగా నిర్వహించారు. సుదర్శన మూల మంత్రం, వెంకటేశ్వర స్వామి మూల మంత్రం, నరసింహ స్వామి మూల మంత్రము అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం, అన్నప్రసాద వినియోగం లో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో గోవింద దీక్ష గురు స్వాములు అలవల మాధవస్వామి, లైఫ్ స్టైల్ చిట్టి స్వామి, సురేష్ స్వామి, సామాను ప్రసాదు స్వామి తదితర గోవింద మాల ధారణ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు ఢీ వ్యక్తి కాలుకు గాయాలు

క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, పట్టణం లోని పామూరు రోడ్డు ఎన్టీఆర్ బొమ్మ దగ్గర ఒంగోలు నుంచి పామూరు వెళ్తున్న బస్సు మలుపు తిప్పుతూ ఏరియా వైద్యశాలకు వస్తున్న వృద్ధుడు ని చూసుకోకుండా బస్సు తిప్పడంతో కుడికాలు నుజ్జు నుజ్జు అయి%శీ%ది . వివరాలు లోకి వెళ్తే పొన్నలూరు మండలం విప్పగుంట గ్రామానికి చెందిన సత్తెనపల్లి నరసయ్య అని బాధితులు తెలియపరిచారు. బాధితులు గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు.

## నేడు మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మ దిన వేడుకలు



వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా, మాజీ ఎమ్మెల్యే వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9:30 గంటలకు వ లేటి వారి పాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతు%శీ%దని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనువోలు లక్ష్మీ నరసింహ%శీ% ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. వైయస్సార్ కుటుంబ సభ్యులు, వివిధ పదవులలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొనవలసినదిగా ఆయన కోరారు.

## అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు.. ఇంచార్జి ఏ ఓ. దుర్గ



లింగ సముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,మండలంలో చిన్న పవని ,పెదపవని గ్రామాల పరిధి లోని ఎరువులు,విత్తనాల దుకాణాల తనిఖీల నేపథ్యంలో ఇన్చార్జ్ మండల వ్యవసాయ అధికారి సి. హెచ్. దుర్గ మండలంలోని ఎరువులు వ్యాపారులందరికీ ఎరువులు అధిక ధరకు అమ్మిన , కృత్రిమ కొరత సృష్టించిన తగిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమకి కావలసిన ఎరువులు మండలంలోని లైసెన్స్ డీలర్ల వద్ద నిర్ణీత ధరకే ఎరువులను కొనుగోలు చేసి రసీదు పొందవలనని సూచించారు. రైతులకు కావలసిన ఎరువులను తమ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రం ద్వారా తెప్పించి అందజేస్తామని ఆమె చెప్పారు.

## నిండు జీవితానికి - రెండు చుక్కలు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,జాతీయ పోలియో ఆదివారంప్రతి చిన్నారికి పోలియో చుక్కలను 0.. 5సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ మెంబర్స్ వి.శరత్ బాబు, జి. ఇమానియల్ తెలిపారు. పోలియో వ్యాధి నుంచి శాశ్వత రక్షణభవిష్యత్ తరాలకు ఆరోగ్యమైన జీవితం ఉంటుందన్నారు. ఒక చుక్క %-% జీవితాంతం భద్రత పోలియో రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ఆరోగ్యవంతమైన సమాజం మన లక్ష్యం అని పేర్కొన్నారు. మీ సమీపంలోని పోలియో కేంద్రంలో చుక్కలను వేయించాలని చెప్పారు.పోలియో మహమ్మారిని తరిమికొడదాం చిన్నారుల బంగారు భవిష్యత్తుకి బాటలు వేద్దామని సూచించారు.

# నాటి ఉపాధి పెండింగ్ పనుల నమోదుకు గ్రీన్‌సిగ్నల్

**రేపటిలోగా డ్వామా కార్యాలయానికి వివరాలు, ఆ తర్వాత క్లోజ్**

**ఇప్పటివరకు రూ.87కోట్ల విలువైన 2,996 పనుల జాబితా చేరిక**

**గతేడాది రూ.23కోట్ల బిల్లుల చెల్లింపు**

**రూ.45కోట్లు పెండింగ్**




క్రైం కౌంటర్ న్యూస్ : ఒంగోలు, డిసెంబరు 20 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభ్యర్థన మేరకు కేంద్రం నుంచి సానుకూల సంకేతాలు రావడంతో ఉపాధి పెండింగ్ బిల్లుల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం చివరి అవకాశం ఇచ్చింది. అలాంటి పనులను క్షేత్రస్థాయి అధికారులు నమోదు చేసి ఈనెల 22వతేదీ సాయంత్రానికి డ్వామా పీడీ కార్యాలయాలకు చేర్చాలని ఆదేశించింది. 2014-19 మధ్యకాలంలో ఉపాధి మెటీరియల్ కోటా నిధులతో పెద్దఎత్తున నాటి టీడీపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టింది. మౌలిక సదుపాయాలైన సీసీరోడ్లు, డ్రెయిన్‌లు, పంచాయతీ, అంగన్ వాడీ భవనాలు, స్కూళ్లకు ప్రహరీల నిర్మా ణం, శ్మశానాల అభివృద్ధి, తాగునీటి పైపు లైన్లు, గ్రావెల్ రోడ్లు వంటివి భారీగా చేయిం చింది. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల విలువైన పనులు జరగ్గా జిల్లాలోనూ సుమారు వెయ్యి కోట్లకుపైగా చేశారు. అయితే 2019 ఎన్నికల ముందు ఏడాది (2018-19)లో చేసిన పనులకు ఆర్థిక వెసులుబాటు పరిమితితోపాటు ఎన్నికల కారణంగా బిల్లుల చెల్లింపు సకాలంలో జరగలేదు.

రూ.150కోట్ల బిల్లులు పెండింగ్

2018-19 ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం రావడంతో పెండింగ్ బిల్లులు చెల్లింపులు నిలిపేసింది. సుమారు రూ.150 కోట్ల వరకు అలా నిలిచిపోయాయి. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి కూడా పనులు చేసిన వారికి ఇవ్వలేదు. ఈ పనులలో కొన్ని మాత్రమే ప్రభుత్వ లెక్కల్లోకి అంటే డ్వామా పరిధిలోని కంప్యూటర్‌లోని సంబంధిత సాఫ్ట్‌వేర్‌లోకి అప్‌లోడ్ చేయగా అత్యధిక భాగం ఎం.బుక్ నమోదు కూడా చేయలేదు. ఎం.బుక్ నమోదు చేసినా కంప్యూటర్‌లో అప్‌లోడ్ జరగలేదు. అలా వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలతో అప్పట్లో పనులు చేసిన వందలాది మంది టీడీపీకి చెందిన గ్రామస్థాయి నాయకులు డబ్బులే రాక అప్పులపాలై గగ్గోలుపెట్టారు. కొద్దిమంది కోర్టుకు వెళ్లి అరకొర బిల్లులు పొందినప్పటికీ 95శాతం మంది అవస్థలు పడ్డారు. కాగా తిరిగి టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ బిల్లులు చెల్లింపు అంశం తెరపైకి వచ్చింది. పెండింగ్ పనులకు సంబంధించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ అయిన వాటికి మాత్రమే చెల్లింపులకు అవకాశం ఉండటంతో వాటిని క్లియర్ చేసే ప్రయత్నం చేసింది. అలా జిల్లాలో రూ.37కోట్లు విలువైన పనుల వివరాలు అప్‌లోడ్ చేసి ఉండగా వాటిలో రూ.23కోట్లు రెండు విడతలుగా విడుదల చేసింది. మరో రూ.15 కోట్లు చెల్లించాల్సి ఉంది.

అందుబాటులో లేని వివరాలు

చెల్లింపులు జరిగినవిపోను మరో రూ.100 కోట్ల విలువైన పనులు జరిగి ఉన్నట్లు అంచనా. వాటిలో వర్క్ ఐడీ ఉన్న వాటిని క్లోజ్ చేసినట్లు అప్పటి వైసీపీ ప్రభుత్వం చూపించడంతో ప్రస్తుతం ఆ వివరాలు అందుబాటులో లేవు. మరికొన్నింటికి ఎం.బుక్ నమోదు కాకపోగా, మరికొన్ని అసలు సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ కాలేదు. మరోవైపు ఆ పనులు జరిగిన కాలంలో టీసీఎస్ సాఫ్ట్‌వేర్ ఉండగా అనంతరం మరో కంపెనీ సాఫ్ట్‌వేర్‌ను మార్చడంతో అసలు ఏ వివరాలూ అందుబాటులో లేవు. పాత వాటిని పరిశీలించాలన్నా, తిరిగి అప్‌లోడ్ చేయాలన్నా కేంద్రప్రభుత్వం పాత సాఫ్ట్‌వేర్‌ను పునరుద్ధరించాల్సి ఉంది. అందుకోసం ఏడాది కాలంగా సీఎం, డిప్యూటీ సీఎంలు ఒకవైపు ప్రయత్నిస్తూనే మరోవైపు మండల స్థాయి కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రికార్డులు, పనులు చేసిన వారి దగ్గర ఆధారాల ప్రాతిపదికన పెండింగ్ పనుల వివరాలు సేకరిస్తున్నారు. అలా జిల్లాలో రూ.87 కోట్ల విలువైన 2,996 పనుల జాబితా డ్వామా పీడీ కార్యాలయానికి చేరింది.

కొండపి, గిద్దలూరుల్లో అత్యధికం

జిల్లాలో అత్యధికంగా మంత్రి స్వామి ప్రాతినిథ్యం వహిస్తున్న కొండపి నియోజకవర్గంలోనే 2,104, గిద్దలూరులో 718 పనులు చేశారు. ఇతర నియోజకవర్గాల్లోనూ ఉన్నాయి. ఆయా పనుల వారీ వివరాల అప్‌లోడ్‌కు ఎప్పుడు అవకాశం వస్తే అప్పుడు చేసేలా అంతా సిద్ధం చేసి ఉంచారు. కాగా ఏడాదిగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తిని ఆలకించిన కేంద్రం ఆ పనులు అప్‌లోడ్‌కు అవకాశం ఇచ్చేందుకు సిద్ధమై సదరు సంకేతాలను రాష్ట్రానికి ఇచ్చినట్లు సమాచారం. దీంతో అలాంటి పనులు ఇంకా ఏమైనా ఉంటే తక్షణం వివరాలు ఇవ్వాలని అన్ని జిల్లాల పీడీలను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇక ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసింది. దీంతో జిల్లాలో ఈ తరహా పెండింగ్ పనులు ఉంటే ఈనెల 22లోపు తమ కార్యాలయానికి అందజేయాలని డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ అన్ని మండలాల అధికారులకు సూచించారు. ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 22 తర్వాత వివరాలు తీసుకునే అవకాశం లేదని ఆయన తెలిపారు. పనులు చేసి అవి నమోదు కాక, బిల్లులు రాక ఎదురుచూస్తున్న వారు కూడా మండల స్థాయిలో ఏపీడీవోలను సంప్రదించి సంబంధిత పనుల వివరాలను తమ కార్యాలయానికి వచ్చేలా చూసుకోవాలని

# ప్రజలతో మాట్లాడుతున్న కేంద్ర అధికారి శ్రీనివాసరావు

**ఆస్పిరేషనల్ బ్లాక్‌గా ఎర్రగొండపాలెం**

**నీతి అయోగ్ ద్వారా మారుతున్న రూపురేఖలు**

**రాష్ట్రంలోని 7 జిల్లాల్లో 15 మండలాలు ఎంపిక**

**వాటిలో వైపాలెంకు చోటుకల్పించిన కేంద్రం**

**39 అంశాల్లో అభివృద్ధికి ప్రణాళిక**

**ఇప్పటికే 6 అంశాల్లో 100 శాతం లక్ష్యసాధన**



క్రైం కౌంటర్ న్యూస్ : త్రిపురాంతకం, డిసెంబరు 20 : కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ద్వారా ఎంపిక చేసిన రంగాల్లో అభివృద్ధికి దేశవ్యాప్తంగా కొన్ని ఆకాంక్షిత మండలాలను (ఆస్పిరేషనల్ బ్లాక్) ఎంపిక చేసింది. అందులో రాష్ట్రంలోని 7 జిల్లాల్లో 15 మండలాలు ఉన్నాయి. వాటిలో ఎర్రగొండపాలెం మండలానికి చోటు దక్కింది. 2023 జనవరి నుంచి ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా మండలంలో చేపట్టిన పలు కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఇప్పటివరకు వెనుకబడిన మండలంగా ఉన్న ఎర్రగొండపాలెం ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. విద్య, ఆరోగ్యం, పోషణ, వ్యవసాయం, ఉపాధి వంటి కీలకరంగాలపై ప్రత్యేక దృష్టి సారించి పలు ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేపట్టిన కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి.

6 అంశాల్లో 100 శాతం లక్ష్యసాధన

ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 39 అంశాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందులో ఇప్పటికే ఎర్రగొండపాలెం మండలంలో 6 అంశాల్లో నూరు శాతం లక్ష్య సాధనకు అధికారులు కృషి చేశారు. ఇప్పటివరకు పలు విషయాల్లో ప్రజలు కనీసం నమోదు చేయించుకోవాలనే అవగాహన కూడా లేదు. కానీ ఈ కార్యక్రమం ద్వారా బీపీ, షుగర్, గర్భిణిల నమోదు అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించారు. దీనివల్ల వారికి కొంత ఆర్థిక భరోసాతోపాటు వైద్య సహాయం అందే అవకాశాలు మెరుగుపడ్డాయి. ఏఎన్‌సీ నమోదు చేసిన గర్భిణుల శాతం పెంపు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్ చేయించుకునే వ్యక్తుల శాతం, డయాబెటిక్ స్క్రీనింగ్ చేసిన వ్యక్తులు, ఐసీడీఎస్ ద్వారా పోషకాహారం తీసుకునే గర్భిణుల శాతం, మట్టి నమూనా సేకరణకు లక్ష్యం అనుగుణంగా సాయిల్ హెల్త్ కార్డుల శాతం, రివాల్వింగ్ ఫండ్ పొందేలా స్వయం సహాయక సంఘాల శాతం పెంచడం వంటి వాటిలో నూరుశాతం లక్ష్యం సాధించారు. ఇందుకుగాను ప్రభుత్వం ఈనెల 8న ఒంగోలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అధికారులు, సిబ్బందికి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ రాజాబాబు అవార్డులతో సత్కరించారు.

పరిశీలనకు కేంద్ర అధికారి నియామకం

ప్రతి ఆస్పిరేషనల్ బ్లాక్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమాల అమలుతీరును పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికారిని నియమించింది. అందులో భాగంగా ఎర్రగొండపాలెంకు ఐవోఎఫఎస్ క్యాడర్ అధికారైన వీరగంధం శ్రీనివాసరావును నియమించింది. ఈయన కేంద్ర పశు సంరక్షణ, పాల ఉత్పత్తుల విభాగం డైరెక్టర్‌గా ఉన్నారు. కొద్దిరోజుల కిందట ఎర్రగొండపాలెం వచ్చిన ఆయన మండలంలోని విద్యా వ్యవస్థ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అంగన్‌వాడీ, స్వయం సహాయ సంఘాల తీరుతెన్నులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఒంగోలులో కలెక్టర్‌తోపాటు జిల్లా అధికారులతో ఇక్కడ అమలుతీరుపై సమీక్ష నిర్వహించారు.

సాధించిన ర్యాంకుల ఆధారంగా నిధుల మంజూరు

కేంద్రం సూచించిన 39 సూచికల్లో సాధించిన ప్రగతిని ప్రతి మూడు నెలలకోసారి సమీక్షిస్తారు. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా బ్లాక్‌లలో సాధించిన పురోగతిని బట్టి ర్యాంకులను కేటాయించి వాటి ఆధారంగా రూ.5లక్షల నుంచి రూ.3కోట్ల వరకు నిధులను మంజూరు చేస్తారు. గత మూడునెలల్లో సంపూర్ణతా అభియాన్ సమరోహ్ కార్యక్రమం అమలు ప్రచారం, 6 అంశాల లక్ష్య సాధనకు గాను కేంద్ర ప్రభుత్వం గోల్డ్ మెడల్‌ను ఎర్రగొండపాలెంకు ప్రకటించింది. సాధనకు సహకరించిన సిబ్బందిని సత్కరించేందుకు అవసరమైన కార్యక్రమం ఏర్పాటుకు రూ.5లక్షల ప్రోత్సాహాన్ని అందించింది. ఆస్పిరేషనల్ బ్లాక్ ద్వారా విద్య, ఆరోగ్యం, పోషణ, మౌలిక వసతులు వంటి కీలక రంగాల్లో ప్రభుత్వ అధికారుల సమన్వయం, భాగస్వామ్యం వల్ల అనుకున్న లక్ష్య సాధనతో ఎర్రగొండపాలెం బ్లాక్ ముందుకు వెళ్తోంది. ఇది కేవలం గణాంకాల విజయం కాకుండా ప్రజల జీవన ప్రమాణాల్లో అనుకున్న లక్ష్యం మేరకు మెరుగుదల కావాలని కేంద్రం ఆకాంక్ష.

# సినిమా



## నేను 21 ఏళ్లకే వచ్చేసాను..

స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ 'ఛాంపియన్' ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో రోషన్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో రామ్ చరణ్ గారు మిమ్మల్ని చాలా ప్రశంసించారు కదా.. ఎలా అనిపించింది.? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. చాలా ఆనందంగా ఉంది. చరణ్ అన్న నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. నా గురించి మా సినిమా గురించి టీం గురించి ఆయన చాలా బాగా మాట్లాడారు. నిజంగా చాలా సంతోషంగా ఉంది. 1948లో జరిగే కథ ఇది.. యాక్షన్ డ్రామా వార్ అన్ని చాలా గ్రాండ్ గా ఉంటాయి. చరిత్రలో బైరాన్ పల్లి గురించి చాలామందికి తెలుసు. అందులో మైఖేల్ అనే ఒక ఫిక్షనల్ క్యారెక్టర్ ని క్రియేట్ చేసి ఈ కథని ప్రజెంట్ చేయడం జరిగింది. నేను మామూలుగా తెలుగు మాట్లాడతాను. అయితే ఈ క్యారెక్టర్ ప్రాపర్ హైదరాబాదీ. ఆ యాస స్పష్టంగా నేర్చుకోవడం జరిగింది. మా డైరెక్టర్ హెల్ప్ తో పాటు వర్క్ షాప్స్ కూడా చేశాం అన్నారు రోషన్.

నిజానికి హీరోలందరూ 25 ఏళ్లు ఏజ్ లోనే వస్తారు. నేను 21 ఏళ్లకే వచ్చేసాను. బ్రేక్ లాగా అనిపిస్తుంది కానీ కరెక్ట్ ఏజ్ ఇదే. కం బ్యాక్ ఇవ్వడానికి ఇదే కరెక్ట్ ఏజ్. ఈ గ్యాప్ తీసుకోవడం కూడా కంప్లీట్ గా నా నిర్ణయమే. యాక్టింగ్ అంటే చాలా హ్యూమన్ ఎమోషన్స్ తెలియాలి. దానికి ఒక మెచ్యూరిటీ కావాలి. ఈ మూడేళ్లలో చాలా ట్రావెల్ చేశాను. చాలా నేర్చుకున్నాను. ఈ మూడేళ్లు చాలా హ్యాపీగా జరిగింది. ఇండియాకి స్వతంత్రం వచ్చిన తర్వాత ఇంకా హైదరాబాద్ కి స్వతంత్రం రాని రోజుల్లో జరిగిన కథ ఇది. మా డైరెక్టర్ గారు అన్ని రిఫరెన్సులు ఇచ్చారు. స్వప్న గారు చాలా పర్టికులర్ గా ఉంటారు. డైరెక్టర్ గారు, స్వప్న గారు, ఆర్ డైరెక్టర్ తోట గారు ప్రతిదీ రీసెర్చ్ చేశారు. ఆ కాలంలో ఎలా ఉండేవారు డైరెక్టర్ గారు ప్రతీది కేర్ తీసుకుని చేశారు. ఈ సినిమా కోసం చాలా వర్క్ షాపులు కూడా చేశాము. ఇందులో అద్భుతమైన డ్రామా ఉంది. ప్రతి దానికి ఒక కనెక్షన్ ఉంటుంది. హాలీవుడ్ లో స్పైడర్ మాన్ లాంటి సినిమాలు దాదాపు 3000 కోట్లు పెట్టి తీస్తారు కానీ అందులో ఒక కొత్త నటుడు ఉంటాడు. ఖర్చు పెట్టేది సినిమా మీద. అంత స్ట్రాంగ్ సబ్జెక్టు ఉంది కాబట్టే అంత పెట్టారు. ఒత్తిడి ఉంటుంది. అయితే నేను దృష్టి పెట్టాల్సింది యాక్టింగ్ పైనే. నేనొక్కడినే కాదు బైరాన్ పల్లి గ్రామంలో ప్రతి క్యారెక్టర్ కి ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ కి ఒక ప్రారంభం ముగింపు ఉంటుంది. ఇక తర్వాత సినిమాల గురించి మాట్లాడుతూ.. ఈసారి ఎక్కువ గ్యాప్ లేకుండా కనీసం రెండు సంవత్సరాలకి మూడు సినిమాలు చేయాలని అనుకుంటున్నాను అని చెప్పుకొచ్చారు రోషన్.






## బ్రోకలీ రోజూ తింటే ఏమవుతుందో తెలుసా..? పంబరేపే బెనిఫిట్స్..

చూసేందుకు కాలీఫ్లవర్ లాగా కనిపించే బ్రోకలీ పోషకాల పవర్ హౌస్. ఆకుపచ్చ కూరగాయలో ఒకటైన బ్రోకలీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బ్రోకలీలో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యంతో పాటు అందానికి కూడా అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి. బ్రోకలీలో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో ఉంటే సల్ఫోరఫేన్ అనే సమ్మేళనం ఫ్రీ రాడికల్స్ వల్ల శరీర కణాలు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. తద్వారా క్యాన్సర్ వంటి మహమ్మారి రాకుండా అడ్డుకోవచ్చు.బ్రోకలీలో గ్లుకోసినోలేట్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహాయపడతాయి. తద్వారా కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. బ్రోకలీలో కాల్షియం, విటమిన్ కె వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలకు కావాల్సినంత బలం అందిస్తాయి. తద్వారా వయసు పెరిగినా ఎముకలు బలంగా ఉంటాయి. బ్రోకలీలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండొచ్చు.

బ్రోకలీలో డైటరీ ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది పేగులను ఆరోగ్యంగా ఉంచి మలబద్ధకం ఏర్పడకుండా కాపాడుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కల్పిస్తుంది. అయితే పచ్చిగా తింటే మాత్రం జీర్ణ సమస్యలు వస్తాయి. బ్రోకలీలో పొటాషియం, ఫైబర్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి గుండెకు మేలు చేసే పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి రక్తపోటు అదుపులో ఉంచి హృదయ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతాయి.



## రోజూ ఇవి రెండు తింటే చాలు..

బిజీ లైఫ్‌లో చాలా మంది ఆరోగ్యంపై పెద్దగా శ్రద్ధ పెట్టలేకపోతున్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవడం కొంచెం సవాలుగా ఉన్నప్పటికీ, ఎంతటి బిజీ జీవితంలోనైనా మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. మీ ఉదయం అలవాట్లలో ఒక చిన్న మార్పు చేసుకోవడం ద్వారా రోజంతా ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండవచ్చు. ప్రకృతి మనకు అందించిన అద్భుతమైన పండ్లలో ఖర్జూరం ఒకటి. ఖర్జూరం ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, సహజ చక్కెరలు, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లకు నిలయం. కాఫీ, టీ బదులుగా కేవలం రెండు ఖర్జూరాలు తినటం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.నిరంతరం కెఫిన్ లేదా ఇతర అనారోగ్యకరమైన పదార్థాలను తీసుకునే బదులు, ఉదయం ఖాళీ కడుపుతో కేవలం రెండు ఖర్జూరాలు తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఆమె ప్రకారం, ప్రతి రోజూ రెండు ఖర్జూరాలు తినటం వల్ల మీ శరీరానికి నాలుగు కీలక విధాలుగా ప్రయోజనం చేకూరుతుంది. బిజీగా ఉండి అల్పాహారం దాటవేసే వారికి ఈ ఖర్జూరాలు తక్షణ శక్తిని, పోషణను అందించి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. సాధారణంగా ఉదయం తీసుకునే టీ లేదా కాఫీ ఇచ్చే శక్తి తాత్కాలికమే. కొంతకాలం తర్వాత శక్తి తగ్గిపోయి నిస్సత్తువ ఆవరిస్తుంది. కానీ, మీరు రెండు ఖర్జూరాలు తింటే, అవి మీకు రోజంతా నిలకడగా ఉండే శక్తిని అందిస్తాయి. క్రిటికల్ రివ్యూస్ ఇన్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ నివేదిక ప్రకారం, ఖర్జూరాలలో మూడు రకాల సహజ చక్కెరలు ఉన్నాయి. అవి గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్. వీటిని శరీరం సమర్థవంతంగా వినియోగించుకుని శక్తిగా మారుస్తుంది. ఈ అలవాటు అనవసరమైన ఆకలిని లేదా తీపి తినాలనే కోరికలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖర్జూరంలోని అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీనివల్ల ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతి కలుగుతుంది. ఇది అల్పాహారానికి ముందు అనవసరంగా చిరుతిళ్లు తినకుండా నియంత్రిస్తుంది.ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడంలో ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతిరోజు రెండు ఖర్జూరాలు తినడం వల్ల ప్రేగు కదలికలు సులభతరం అవుతాయి. మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. భోజనం తర్వాత వచ్చే తేలికపాటి అసౌకర్యం కూడా తగ్గుతుంది. మీ ఉదయం ప్రారంభాన్ని ఆరోగ్యకరంగా మార్చుకోవడానికి ఈ చిన్న మార్పును ప్రయత్నించండి. కాఫీ లేదా ప్రాసెస్ చేసిన అల్పాహారాల స్థానంలో కేవలం రెండు ఖర్జూరాలను తీసుకోవడం ద్వారా రోజంతా ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండటంతోపాటు జీర్ణవ్యవస్థను కూడా పటిష్టం చేసుకోవచ్చు. ఈ విధంగా, ఖర్జూరాలు మీ దైనందిన జీవితంలో ఒక భాగమై, ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వేస్తాయి.

## హిస్టరీ రిపీట్ అవుతుందా?

టీ20 ప్రపంచకప్ 2026 కోసం భారత జట్టు ప్రకటనతో క్రికెట్ ఫీవర్ అప్పుడే మొదలైపోయింది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. గత ఏడాది (2024) ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ట్రోఫీని ముద్దాడిన భారత్, ఈసారి సొంత గడ్డపై కప్పును నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉంది. ఇప్పటివరకు టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఏ జట్టు కూడా వరుసగా రెండుసార్లు విజేతగా నిలవలేదు. మరి సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో భారత్ ఆ రికార్డును తిరగరాస్తుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ప్రపంచకప్ చరిత్రను ఒకసారి గమనిస్తే.. భారత్ ఇప్పటివరకు రెండుసార్లు (2007, 2024) విజేతగా నిలిచింది. ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్లతో కలిసి రెండుసార్లు ట్రోఫీ గెలిచిన అతికొద్ది జట్ల జాబితాలో భారత్ ఒకటి. 2007లో ధోనీ సారథ్యంలో తొలి కప్పును గెలిచిన టీమ్ ఇండియా, ఆ తర్వాత 2014లో రన్నరప్‌గా, 2016, 2022లో సెమీఫైనలిస్ట్‌గా నిలిచింది. గత 9 ఎడిషన్లలో పాల్గొన్న భారత్, అత్యంత విజయవంతమైన జట్టుగా గుర్తింపు పొందింది.

గణాంకాల పరంగా చూస్తే టీమిండియా రికార్డులు అద్భుతంగా ఉన్నాయి. ఇప్పటివరకు ఆడిన 52 మ్యాచ్‌లలో భారత్ 36 సార్లు విజయం సాధించగా, కేవలం 15 సార్లు మాత్రమే ఓటమిని చవిచూసింది. ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. ముఖ్యంగా పాకిస్థాన్‌పై భారత్‌కు తిరుగులేని రికార్డు ఉంది. ఆ జట్టును ఇప్పటివరకు 7 సార్లు ఓడించింది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా వంటి దిగ్గజ జట్లపై కూడా భారత్ పైచేయి సాధించింది. అయితే శ్రీలంక, న్యూజిలాండ్ జట్లు మాత్రం వరల్డ్ కప్ వేదికలపై భారత్‌కు గట్టి సవాలుగా నిలుస్తూ వస్తున్నాయి.ఈసారి జరగబోయే 2026 ప్రపంచకప్ ఒక కొత్త శకానికి నాంది పలకనుంది. గత 18 ఏళ్లలో తొలిసారిగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు లేకుండా భారత్ ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగుతోంది. టీ20 వరల్డ్ కప్ ప్రారంభమైనప్పటి నుంచి (2007) అన్ని ఎడిషన్లలో ఆడిన ఏకైక ఆటగాడు రోహిత్ శర్మ. ఇప్పుడు ఆ బాధ్యతను యువ రక్తం భుజానికెత్తుకోనుంది. అనుభవం లేకపోయినా, దూకుడున్న కుర్రాళ్లతో భారత్ హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తోంది.




## తనపై తానే సెటైర్ వేసుకున్న టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

భారత్ - దక్షిణాఫ్రికా మధ్య జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను టీమిండియా 3 - 1తో గెలుచుకున్నప్పటికీ, 2026 టీ20 వరల్డ్ కప్‌కు ముందు పరిష్కరించాల్సిన అంశాలు ఇంకా ఉన్నాయని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ముఖ్యంగా తన బ్యాటింగ్ ఫామ్‌పై సూర్య స్వయంగా విమర్శలు చేసుకోవడం ఆసక్తికరంగా మారింది.

2025 క్యాలెండర్ ఏడాదిలో సూర్యకుమార్ యాదవ్ ఒక్క అర్ధశతకం కూడా చేయలేకపోయాడు. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యుత్తమ టీ20 బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపు పొందిన సూర్య, ఈ ఏడాది సగటు 14 కంటే తక్కువగా నమోదు చేయడం అతని కెరీర్‌లోనే కష్టకాలంగా నిలిచింది.

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఆఖరి టీ20 మ్యాచ్ అనంతరం మాట్లాడిన సూర్యకుమార్, తన ఫామ్‌పై నిజాయితీగా స్పందించాడు. "బహుశా ఈ సిరీస్‌లో మనం పూర్తిగా సాధించలేకపోయిన ఒక్క విషయం బ్యాటర్ సూర్యను కనిపెట్టలేకపోవడమే! ఎక్కడో మిస్ అయ్యాడు. కానీ తప్పకుండా బలంగా తిరిగి వస్తాడు. జట్టుగా మాత్రం నేను చాలా సంతోషంగా ఉన్నాను," అని సూర్య వ్యాఖ్యానించాడు. "మనం కష్టాల్లో ఉన్న ప్రతిసారి ఎవరో ఒకరు ముందుకొచ్చి జట్టును గట్టెక్కించారు. కెప్టెన్‌గా ఇది నాకు చాలా తృప్తినిచ్చింది," అని అతను చెప్పాడు.

2025లో సూర్యకుమార్ యాదవ్ అత్యధిక స్కోర్ 47 నాటౌట్ మాత్రమే. ఈ స్కోర్ పాకిస్తాన్‌తో జరిగిన ఆసియా కప్ గ్రూప్ మ్యాచ్‌లో నమోదైంది. అంతేకాదు, అతని స్ట్రయిక్ రేట్ కూడా ఆశించిన స్థాయిలో లేకపోయి 117.87గా నిలిచింది. ఈ ఏడాది సూర్య ఆడిన 20 మ్యాచ్‌ల్లో కేవలం 218 పరుగులే సాధించాడు. .

అయితే, ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తరఫున సూర్య కుమార్ యాదవ్ అద్భుత ఫామ్ చూపించాడు. ఆ సీజన్‌లో 717 పరుగులు సాధించినప్పటికీ, అదే జోరును టీ 20 అంతర్జాతీయాల్లో కొనసాగించలేకపోయాడు. వరల్డ్ కప్‌కు ముందు చివరి అసైన్‌మెంట్‌గా ఉన్న న్యూజిలాండ్‌తో సిరీస్‌లో అయినా సూర్య కుమార్ యాదవ్ ఫామ్‌లోకి రావాలని అభిమానులు ఆశిస్తున్నారు.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com